



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

దళితుల సంక్షేమానికి చర్యలు

- కలెక్టర్ కోటేశ్వరరావు - బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ పి.కోటేశ్వరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కర్నూలు ఆర్ఎస్ రోడ్డు కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహం వద్ద ఆయన జయంతి నిర్వహించారు. ముందుగా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, దళిత సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడారు. ఎస్‌సి, ఎస్‌టిల అభ్యున్నతికి అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని కూడా పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో దళితులకు స్మశాన వాటికల ఏర్పాటుకు స్థలాలను కూడా గుర్తిస్తున్నామన్నారు. మేయర్ బివి.రామయ్య, ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. దళితులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు మాట్లాడుతూ... జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాలును కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరారు. పలువురు దళిత సంఘాల ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ... పక్కాగా అమలు చేసేలా చూడాలని కోరారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్, దళిత సంఘాల నాయకులు సిహెచ్.మద్దయ్య, సోమ సుందరం, తూర్పాటి మనోహర్ రెడ్డి, పోగు విజయ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో...

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు ఇతర కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్, డిసిసి ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ గుప్త, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న, మంత్రాలయం ఇన్‌ఛార్జి కె.బాబురావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్‌సి.బజారన్న, కిసాన్ సెల్ అధ్యక్షులు పి.శేఖర్ పాల్గొన్నారు.

రాయలసీమ యూనివర్సిటీలో...

రాయలసీమ యూనివర్సిటీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆకెపోగు ఆనందరావు, రిజిస్ట్రార్ సుందరానందపుచ్చాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్సిటీ ప్రొఫెసర్లు నరసింహులు, భరత్ కుమార్, హరి ప్రసాద్ రెడ్డి, నాన్ టీచింగ్ స్టాఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ యూనివర్సిటీలో...

క్లస్టర్ యూనివర్సిటీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి వర్సిటీ రిజిస్ట్రార్ డి.శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి.సుబ్రమణ్య కుమార్, ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హేమంత్, అధ్యాపకులు డాక్టర్ పార్వతి దేవి, డాక్టర్ విజయభారతి వెంకటలక్ష్మి, పరిమళ పాల్గొన్నారు.

డ్వామా కార్యాలయంలో...

జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ సంస్థ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ అమర్‌నాథ్ రెడ్డి, ఏపీడీలు సలీంబాష, సిద్ధా లింగమూర్తి, ఎఒ నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

అంటరానితనంపై 116 చోట్ల ప్రతిఘటన

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు

కర్నూలు కార్పొరేషన్ : దళితులు నేటికీ ఎదుర్కొంటున్న అంటరానితనంపై డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా 116 చోట్ల ప్రతిఘటనలు నిర్వహిస్తామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్‌బాబు హెచ్చరించారు. కర్నూలు నగరంలోని ఆర్ఎస్ కూడలిలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ కర్నూలు ఓల్డ్ సిటీ కార్యదర్శి ఆంద్రా గురుస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు, కెవిపిఎస్ నగర ఉపాధ్యక్షులు డి.విజయమ్మ, టి.లక్ష్మినారాయణ మాట్లాడారు. కర్నూలు నగరంలో ప్రతేడాది ఉత్సాహ పూరిత వాతావరణంతో ప్రారంభమయ్యే మహనీయుల జయంతి ఉత్సవ ప్రారంభం, నిరుత్సాహంగా వెలవెలబోయినట్లు ప్రారంభించడం బాధాకరమన్నారు. కెవిపిఎస్ యువజన నాయకులు ప్రదీప్, ప్రశాంత్, కార్తీక్, చంద్ర పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే మహిళలకు నిజమైన 'ఆసరా'

- ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు

- కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలోనే మహిళలకు నిజమైన ఆసరా లభిస్తోందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్ ఖాన్ తెలిపారు. బుధవారం కర్నూలు నగరంలోని 44వ వార్డు రామలింగేశ్వర పార్క్, వెంకటరమణ కాలనీలో వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ లబ్ధిదారులు, ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌తో కలిసి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా 958 గ్రూపులకు 9,580 మంది మహిళ లబ్ధిదారులకు రూ.5,99,00,000 చెక్కును అందజేశారు. 42వ వార్డు ఇన్‌ఛార్జీ కాశీరెడ్డి, శ్వేతా రెడ్డి, కార్పొరేటర్లు 46వ వార్డు వాసు, షేక్ అహ్మద్, కృష్ణ కాంత్ రెడ్డి, వార్డు నాయకులు జనార్ధన్ రెడ్డి, రాజేష్, మెప్మా పీడీ నాగశివలీల పాల్గొన్నారు.

దూర దృష్టి, దిశా నిర్దేశం గల బాబు జగ్జీవన్ రామ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సమాజంపట్ల దూరదృష్టి, దిశానిర్దేశం గల నేత బాబుజగ్జీవన్‌రామ్ అని, పేద అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డారని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ సీనియర్ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. బుధవారం కర్నూలు నగరంలోని గాయత్రి ఎస్టేట్లో శ్రీ సాయిగురు దత్త పాలి క్లినిక్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అణగారిన వర్గాల ప్రజలకు పాదరక్షలు, గొడుగులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉన్నాయని పేద ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా కూలి పని చేసుకోవాలని, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, నిమ్మరసం మజ్జిగ తాగాలని కోరారు.



పాదరక్షలు, గొడుగులు అందజేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ



వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

10, 11న వాహనాల వేలం

- ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

వివిధ నేరాల్లో, అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన కేసుల్లో సీజ్ చేసిన మొత్తం 216 వాహనాలకు ఈనెల 10, 11న వేలం నిర్వహించనున్నామని కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ బుధవారం తెలిపారు. 164 వాహనాలకు కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్‌లో 52 వాహనాలకు సి.బెళగల్ పోలీసుస్టేషన్‌లో వేలం వేయనున్నారు. ఉదయం 10 గంటలకు ఆయా పోలీసు అధికారుల సమక్షంలో వాహనాల వేలం ప్రారంభమవుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు అదే రోజున తగిన ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చన్నారు. వాహనాల వేలంలో పాల్గొనదలచిన వారు ఖచ్చితంగా మొదట గా వేలం పాట ప్రారంభకాక ముందే తగిన ధరావత్తు చెల్లించి టోకెన్ తీసుకుని వేలం పాటలో పాల్గొనాలన్నారు. ఆధార్ కార్డు ఖచ్చితంగా జిరాక్స్ తెచ్చుకోవాలన్నారు. వేలం పాటలో దక్కించుకున్న వాహనానికి సంబంధించిన వాహనం ధర మొత్తాన్ని అదే రోజు సంబంధిత అధికారులకు చెల్లించి వాహనాలు స్వాధీనపరచుకోవచ్చన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

- డిఇఒకు ఎస్‌ఎఫ్‌ఐ వినతి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

అక్రమ అడ్మిషన్లను నిర్వహిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, నగర అధ్యక్షులు అమర్, నాయకులు చరణ్ డిమాండ్ చేశారు. బుధవారం డిఇఒ వెంకట రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కర్నూలు జిల్లాలో ఉన్న కొన్ని ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లలో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ విచ్చలవిడిగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని తెలిపారు. కర్నూలు నగరంలోని బహిరంగ ప్రదేశాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు, పేపర్ స్టేట్‌మెంట్లు, బస్సుల ద్వారా చేస్తున్నారని చెప్పారు. విచ్చలవిడిగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోకుండా సీట్లకే పరిమితమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యను కాపాడాలంటే తక్షణమే ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చేసిన అక్రమ అడ్మిషన్లను నిలిపివేయాలని కోరారు. లేకపోతే జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



మానమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జె.సుధాకర్

'మా నమ్మకం నువ్వే జగనన్న' ప్రారంభం

ప్రజాశక్తి -కోడుమూరు

మానమ్మకం నువ్వేజగనన్న అనే కార్యక్రమాన్ని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్ బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వగృహంలో కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని జెసిఎస్ కన్వీనర్లతో సమావేశం అనంతరం 'మా నమ్మకం నువ్వే జగనన్న' కిట్ స్టిక్కర్స్‌ను వారి స్వగహంలో మా నమ్మకం నువ్వే జగనన్న స్టికర్ ను అతికించి, జెసిఎస్ కన్వీనర్లకు కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జడ్‌పిటిసి ప్రసన్నకుమార్, సి బెలగల్ మండల జడ్‌పిటిసి సంధ్య గిరిజోన్, కర్నూల్ మండల వైస్ ఎంపిపి నెహెమ్య, కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భీమేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్ మా బాష, జెసిఎస్‌కన్వీనర్లు సత్యం రెడ్డి, ఎల్ వెంకటేశ్వర్లు, మహేశ్వర్ రెడ్డి, తులసి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కర్నూల్ జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,పెద్ద మనోహర్ రెడ్డి ,ఆదాము, సంపత్ పాల్గొన్నారు.

రూ.4 కోట్ల వైఎస్ఆర్ ఆసరా చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-సి బెళగల్ : గత ప్రభుత్వం మహిళాభిద్ధిని పూర్తిగా పట్టించుకోలేదని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం బెళగల్ లో ఆసరా కార్యక్రమంను ఎపిఎం వెంకటస్వామి చేపట్టారు. ఇందుకు ఎమ్మెల్యే హాజరు కావడంతో ఆయన చేతుల మీదుగా రూ.4 కోట్ల 70 లక్షల 7వేల అందజేశారు. వైసిపి మహిళా అభివృద్ధి క్షేత్రస్థాయిలో చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖధికారులు, సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్‌కు యుటిఎఫ్ నేతలు నివాళ్లు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయనకు విగ్రహానికి యుటిఎఫ్ నేతలు బుధవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు, జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మారెప్ప, ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్, జిల్లా నాయకులు యెహోషువా, మద్దిలేటి, తిమ్మన్న, హనుమంతు, కాంతారావు తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు పాలకులు కృషి చేయాలన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘననివాళి



జగ్జీవన్‌రామ్‌కు ఎమ్మెల్యే కాటసాని నివాళి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలువురు నివాళ్లు అర్పించారు. కల్లూరు అర్బన్ 30 వ వార్డు పార్కులోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 30 వవార్డు కార్పొరేటర్ కాశపోగు జయరాముడు, దళిత క్రిస్టియన్ పోరాట సమితి నాయకులు రాజ్ కుమార్, వైసిపి ఎస్‌సి సెల్ నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ సందేపోగు, వైసిపి నాయకులు ముళ్ల హుస్సేన్ సాహెబ్, కుల ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఆర్ఎస్ రోడ్డు సర్కిల్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి టిడిపి కర్నూలు ఇన్‌ఛార్జి టిజి.భరత్, కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి ఆకేపోగు ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

తుగ్గలి: ఆర్ఐ ఆర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అనసూయ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల సర్వేయర్ గాదిలింగప్ప, రంగస్వామి, హెచ్ఎం నాగేంద్ర పాల్గొన్నారు.

మద్దికెర: మద్దికెర మండల కేంద్రంలో జై భీమ్ , ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో...

కర్నూలుకార్పొరేషన్: ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో ఎస్ఇ ఎం ఉమాపతి బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఇడిఆర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ ఇంజనీర్ కె.పెద్దయ్య, విజయ భాస్కర్, జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఎఒ సిహెచ్ రాఘవులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో...



బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టిఎన్.నాయుడు, సీనియర్ న్యాయవాది మాజీ అధ్యక్షులు వై.జయరాజు ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా న్యాయవాదులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వెల్దుర్తి : వెల్దుర్తి మండల ఎంఆర్‌పిఎస్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీనివాసులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సిపిఐ కార్యాలయం లో సిపిఐ మండల కార్యదర్శి కృష్ణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.

మహిళాభివృద్ధికి కృషి :ఎమ్మెల్యే శ్రీదేవి

ప్రజాశక్తి-తుగ్గలి

మహిళల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని,ఆర్థిక స్వావలంబన దిశగా సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. బుధవారం మండల పరిధిలోని జొన్నగిరిలో మూడో విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కును పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలో 673 పొదుపు సంఘాల్లోని 6914 మంది మహిళలకు రూ 3.82 కోట్లు మాఫీ చేశారన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సీఎం వైఎస్. జగన్ నెరవేర్చారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ నాగేష్, జిల్లా కమిటీ సభ్యుడు రామచంద్రరెడ్డి, జడ్‌పిటిసి పులికొండ నాయక్, ఎంపిపి ఆదెమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు విజయలక్ష్మి, గోపాల్ రెడ్డి, వైస్ ఎంపిపి మల్లికార్జున్ రెడ్డి , ఎర్ర నాగప్ప, కార్పొరేషన్ డైరెక్టర్లు గుంత దేవి, టి.ఎండి హుస్సేన్, వైసిపి నాయకులు రఘు, పకీరప్ప, సోమశేఖర్ రెడ్డి, తేరప్ప, ఐకెపి ఎపిఎం రాధాకృష్ణ సిసిలు రవి ఆంజనేయులు పాల్గొన్నారు.

సునీత్ చోప్రా మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : వ్యవసాయ కార్మిక సంఘం మాజీ కార్యదర్శి సునీత్ చోప్రా మృతి ప్రజా పోరాటాలకు తీరనిలోటని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న మజ్దూర్ కిసాన్ ర్యాలీ వెళ్తుండగా మార్గమధ్యంలో మంగళవారం మరణించారని, ఆయన మృతికి సిఐటియు జిల్లా కమిటీ సంతాపం తెలియజేస్తుందని అన్నారు. సునీత్ చోప్రా విద్యార్థి ఉద్యమం ప్రారంభ దశలో కీలకపాత్ర పోషించాడని తెలిపారు. జెఎన్‌యు విద్యార్థిగా యూనియన్ నిర్మాణంలో ప్రకాష్ కరత్‌తో కలిసి కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. డివైఎఫ్ఐ ఆవిర్భావంలో కూడా సునిత్ చోప్రా కీలక పాత్ర పోషించారన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘంలో కీలకమైన పాత్ర పోషించాడని రైతాంగం ఎక్కడ తీవ్రంగా నష్టపోతే అక్కడకు వెళ్లి వారి స్థితిగతుల గురించి తెలుసుకునే వాడని ఆయన అన్నారు. కర్నూలు ఉమ్మడి జిల్లాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితి ఏర్పడినప్పుడు ఆయన మన జిల్లాలో పర్యటించారని గుర్తు చేసుకున్నారు. సునీత్ చోప్రా లాంటి నాయకుడి మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని ఆయన అన్నారు.



మహిళా పక్షపాతి వైఎస్‌జగన్ : కాటసాని

ప్రజాశక్తి-కర్నూల్ హాస్పిటల్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. కల్లూరు అర్బన్ 34 వ వార్డు నిర్మల్ నగర్ లో వైఎస్.ఆసరా పథకం కింద 32,33,34, 35 వార్డుల్లోని పొదుపు మహిళలకు చెక్కు పంపిణీ కార్యక్రమం కార్పొరేటర్ వై వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. కాటసాని రామ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళా పక్షపాతి అని, నిరంతరం మహిళా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలోని అక్కా చెల్లమ్మల ఆనందమే ధ్యేయంగా పాలన అందిస్తున్నారని అన్నారు. వైఎస్ఆర్ ఆసరా పథకం 3వ విడత కింద మహిళా సంఘాల గ్రూపులకు వచ్చిన చెక్కును పంపిణీ చేశారు. డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు, కార్పొరేటర్లు మైతాపు నరసింహులు, ఎరుకల వెంకటేశ్వర్లు, సాపూరు మాధురి, శ్వేతారెడ్డి, మిద్దె చిట్టెమ్మ, కో-ఆప్షన్ మెంబర్లు కృష్ణమూర్తి, సుకన్య పాల్గొన్నారు.




సాయిసుబ్బయ్య రవీంద్రలో మాతృదినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

సాయిసుబ్బయ్య రవీంద్రలో మాతృదినోత్సవ వేలుకలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు మాధవీనగర్ నందలి రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూలు , రెవెన్యూ కాలనీ నందలి రవీంద్ర టాలెంట్ స్కూల్స్ లో 'మాతదినోత్సవ ముందస్తు వేడుకలు' కరస్పాండెంట్ పిబివి. సుబ్బయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి విద్యార్థుల మాతృమూర్తులను ఆహ్వానించారు. పిల్లలు, మాతృమూర్తులకు పాదనమస్కారం చేసిన చందాన తాంబూలాలను తల్లులకు అందజేసి వారి నుండి అక్షింతల ద్వారా ఆశీస్సులు పొందారు. మాతమూర్తులలో ఆనందభాష్పాలు నింపాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పిబివిసుబ్బయ్య మాట్లాడుతూ నేటి సమాజంలో చదువుకు కొరతలేదని, విలువలతో కూడిన విద్యను అందించడంలో తమ వంతు పాత్రను నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచంలో భారతీయ సంస్కృతిలో మాత్రమే తల్లి, తండ్రి, గురువు, దైవముల ద్వారా విలువలతో కూడిన విద్య సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించుటలో భాగస్వాములు కావాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ శారద, హెచ్ఎం నాగేంద్ర, సుభద్ర, కో-ఆర్డినేటర్లు సౌజన్య, అత్తరబేగంలు ప్రసంగించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు మామృమూర్తులు పాల్గొన్నారు.



మహిళా సాధికారతే లక్ష్యం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు

ప్రజాశక్తి - హొళగుంద



చెక్కును అందజేస్తున్న మంత్రి గుమ్మనూరు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది సాధికారత సాధించాలని వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. బుధవారం ఆసరా పథకం మూడో విడత చెక్కును మహిళలకు అందజేశారు. మంత్రి గుమ్మనూరు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. వైఎస్ఆర్ ఆసరా పథకం మూడో విడత కింద 1999 పొదుపు సంఘాలకు 2017 మంది పొదుపు మహిళలకు రూ.65 లక్షల అందించినట్లు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వైసిపి తాలూకా బాధ్యులు గుమ్మనూరు నారాయణస్వామి, డిఆర్‌డిఎ పీడీ వెంకటసుబ్బయ్య, ఎంపిడిఒ దాసు నాయక్, హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆదినారాయణ, వెలుగు ఎసి నవీన్, ఇన్‌ఛార్జీ ఎపిఎం హనుమంతు, ఎంపిపి తనయుడు ఈసా, వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా, నాయకులు కోయిలతోట వెంకటేష్, శేషప్ప, ఎస్‌కె.గిరి, అయ్యాలప్ప పాల్గొన్నారు.

ర్యాలీ రూట్ మ్యాప్ పరిశీలన

ప్రజాశక్తి - హొళగుంద



రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న అధికారులు

హనుమాన్ జయంతి ర్యాలీ రూట్ మ్యాప్‌ను ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అడిషనల్ ఎసీప కృష్ణ కాంత్ పటేల్ బుధవారం పరిశీలించారు. గతేడాది హనుమాన్ జయంతి ర్యాలీ సందర్భంగా హిందూ, ముస్లింలు ఒకరిపైఒకరు దాడులు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా అలాంటి సంఘటనలు జరగవచ్చని భావించి ముందు జాగ్రత్త చర్యగా హనుమాన్ జయంతికి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. హిందువులు హైకోర్టును ఆశ్రయించగా పోలీసు బందోబస్తు నడుమ ప్రశాంతంగా హనుమాన్ జయంతి జరుపుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. అందులో భాగంగానే హనుమాన్ జయంతి ర్యాలీ రూట్ మ్యాప్‌ను పరిశీలించినట్లు తెలిసింది. ఆదోని డీఎస్పీ వినోద్ కుమార్, ఆలూరు సిఐ ఈశ్వరయ్య, ఎస్‌ఐలు అబ్దుల్ జహీర్, విజయ్ కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

కుంకనూరు నుంచి రోడ్డు వేయాలి

- డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - దేవనకొండ



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

కుంకునూరు గ్రామం నుంచి మెయిన్ రోడ్డు వరకు రోడ్డు వేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డిమాండ్ చేశారు. బుధవారం డివైఎఫ్ఐ గ్రామ కమిటీ సమావేశం గ్రామ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా రాఘవేంద్ర హాజరయి మాట్లాడారు. గ్రామం నుంచి మెయిన్ రోడ్డు వరకు రోడ్డు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు దెబ్బతిని ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గర్భిణులు, అనారోగ్యంతో బాధపడే వారిని ఆస్పత్రికి తీసుకెళ్లాలన్నా, రోడ్డుపై ప్రయాణం చేయాలన్నా ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు. విద్యార్థులకు పరీక్ష వేళలో సమయానికి కేంద్రానికి చేరుకోవాలంటే అవస్థలు తప్పడం లేదన్నారు. ఈ రోడ్డు వెంటనే వేయకపోతే జరిగే ప్రమాదాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీ పోరాటాలకు దిగుతామని తెలిపారు. డివైఎఫ్ఐ నాయకులు గురురాజు, మహేష్, గణేష్, హరి, రాఖీ, సింహాద్రి, రసూల్, ఉరుకుంద, చెన్నకేశవ పాల్గొన్నారు.

నూతన గదుల నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని శ్రీనీలకంఠేశ్వర స్వామి జిల్లా పరిషత్ పాఠశాలలో నాడు-నేడు నిధుల కింద చేపడుతున్న నూతన గదుల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పరిశీలించారు. బుధవారం పాఠశాలలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. లక్ష్మీ కాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, కమిషనర్ ఎన్.గంగిరెడ్డి, డిఇఇ మనోహర్ రెడ్డి, ఎల్‌ఎల్‌సి డిఇఇ లక్ష్మన్న కుమార్ పాల్గొన్నారు.

పథకం ప్రకారమే హత్య...

- డీఎస్పీ వినోద్ కుమార్
- నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - ఆదోని



నిందితులను ప్రవేశపెడుతున్న డీఎస్పీ వినోద్ కుమార్

ముందుగా రచించిన పథకం ప్రకారమే పింజరి హుస్సేన్ బాషను హత్య చేసినట్లు విచారణలో వెల్లడైందని ఆదోని డీఎస్పీ వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం డీఎస్పీ కార్యాలయ ఆవరణలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కౌతాళం మండలం హాల్వి గ్రామానికి చెందిన పింజరి హుస్సేన్ బాష గత మూడేళ్ల నుంచి గ్రామంలో ఉన్న ప్రభుత్వ వైన్ షాపులో సూపర్ వైజర్‌గా పని చేస్తున్నారని తెలిపారు. ఆయన గత పదేళ్ల నుంచి హాల్వి గ్రామంలో ఉన్న మౌలాలి దొడ్డి మసీదు కమిటీకి ఛైర్మన్‌గా ఉన్నారని చెప్పారు. ఆ మసీదు స్థలం విషయంలో మసీదు కమిటీ వారికి, అదే గ్రామానికి చెందిన ప్రస్తుతం ఆదోనిలో నివాసం ఉంటున్న లక్ష్మినారాయణ కొడుకులు రవి, నరేశ్, రాజశేఖర్‌కు సివిల్ తగాదా నడుస్తోందని తెలిపారు. ఆదోని కోర్టులో కేసులు కూడా జరుగుతోందని చెప్పారు. మొదటగా జూనియర్ సివిల్ కోర్టులో రవి, నరేశ్, రాజశేఖర్‌కు సంబంధించిన కేసులు డిస్మిస్ అయ్యాయని తెలిపారు. ఆదోని సివిల్ ప్రిన్సిపల్ కోర్టులో అప్పీల్‌లో కూడా వారి కేసులు డిస్మిస్ అయ్యాయని చెప్పారు. దీనికంతటికి ప్రధాన కారణం మసీదు కమిటీ ఛైర్మన్ హుస్సేన్ బాష అని, ఆయనపై పగ పెంచుకొని, ఆయనను చంపితే కానీ ఈ మసీదు స్థలం రాదని పథకం పన్ని, హుస్సేన్ బాష కదలికలపై నిఘా పెట్టారని తెలిపారు. రోజూ హుస్సేన్ బాష రాత్రి భోజనం చేసిన తర్వాత వాకింగ్‌కు వెళ్లేవారని చెప్పారు. అది తెలుసుకొని నిందితులు మార్చి 29న రాత్రి హుస్సేన్ బాష ఇంట్లో భోజనం చేసిన తర్వాత సుమారు 8.30 గంటలకు హుస్సేన్ బాష, పింజరి రాజాలు ఇద్దరు కలిసి హాల్విలోని వల్లూర్ క్రాస్ రోడ్డులో వాకింగ్ చేస్తూ ఉన్నారన్నారు. ముందుగానే వేసుకున్న పథకం ప్రకారం అదే గ్రామానికి చెందిన నిరంజన్ ఇచ్చిన సమాచారం మేరకు హుస్సేన్ బాష వల్లూర్ క్రాస్ రోడ్డు వద్దకు వచ్చేసరికి కళ్లలో కారం చల్లి కత్తులతో తల, మెడ, చేతుల మీద అతి కిరాతకంగా నరికారని తెలిపారు. మోటార్ సైకిల్‌పై కర్ణాటక రాష్ట్రం సిరుగుప్ప వైపు పారిపోయారని చెప్పారు. నిందితులు కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, సిరుగుప్పలో ఉండి అక్కడ నుంచి కేసు విషయం ఆదోనిలోని లాయర్‌ను కలవడానికి వెళ్తుండగా నిందితులను అరెస్టు చేసినటుల్ల తెలిపారు. వారి వద్ద నుంచి కేసులో ఉపయోగించిన 2 మోటార్ సైకిళ్ళు, 3 కొడవళ్లు, 5 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. త్వరగా కేసును ఛేదించినందుకు అభినందించినారు. గ్రామాల్లో సివిల్, భూతగాదాలుంటే కోర్టుల ద్వారా పరిష్కరించుకోవాలే తప్ప చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోసిగి సిఐ ఏరిసా వలీ, కౌతాళం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి పోలీసులు ఉన్నారు.

ఘనంగా పీఠాధిపతుల పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థుల పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం పీఠాధిపతుల పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శ్రీగురు సార్వభౌమ సంస్కృత విద్యాపీఠం విద్యార్థులు తైల అభ్యంగన స్నానం చేయించారు. ఈ సందర్భంగా పీఠాధిపతుల పూర్వాశ్రమ తల్లిదండ్రులు మంజులబాయి, రాజా ఎస్.గిరియాచార్యులు తైలం రాసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమఠం యాగశాలలో ఆయుష్షు, ధన్వంతరి, పరమాన, నవగ్రహ హోమాలను డోన్ రాఘవేంద్రాచార్ ఆధ్వర్యంలో పండితులతో కలిసి నిర్వహించారు. పండితుల వేద మంత్రాలతో నిర్వహించిన వివిధ హోమాలను పీఠాధిపతుల చేతుల మీదుగా పూర్ణాహుతితో ముగించారు. పీఠాధిపతులు శ్రీసుబుధేంద్రతీర్థుల పుట్టిన రోజు సందర్భంగా శ్రీమఠం ఉద్యోగులతో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీమఠం ఎఎఒ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కె.శ్రీనివాసరావు, వెంకటేష జ్యోషి, ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతిఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి, ఎస్ఇ సురేష్ కోనాపూర్, ఎఇ బద్రినాథ్, మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వాదిరాజాచార్, దివాన్ సుధీంద్రాచార్, సహాయక పిఆర్ఒ హొన్నాళ్లి వ్యాసరాజాచార్ పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతులు

ఎంసెట్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

- పట్టణ సిఐ శ్రీరామ్

ప్రజాశక్తి - ఆదోని



ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న సిఐ

ఉచిత కోచింగ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ర్యాంకులు సాధించాలని ఆదోని త్రీటౌన్ సిఐ శ్రీరామ్ పేర్కొన్నారు. పట్టణంలోని విశ్వ నారాయణ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఎంసెట్ కోచింగ్‌ను సిఐ శ్రీరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐ శ్రీరామ్, 3వ పట్టణ ఎస్ఐ పీరయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా, డివైఎఫ్ఐ మాజీ నాయకులు లక్ష్మన్న మాట్లాడారు. విద్యార్థులు రూ.వేలకు వేలు ఫీజులు చెల్లించి ఎంసెట్ కోచింగ్‌కు వెళ్ల లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇలాంటి ఉచిత కోచింగ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థి సంఘంగా విద్యార్థులకు ఉచిత ఎంసెట్ కోచింగ్ నిర్వహిస్తూ, విద్యార్థుల్లో పరీక్షలంటే భయాందోళనను దూరం చేస్తూ, భవిష్యత్తులో మోడల్ ఎంసెట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత ఎంసెట్ కేంద్రాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్ కుమార్, గౌస్, నాగరాజు, శశి, పవన్ పాల్గొన్నారు.

'ఉమ్రా యాత్రికులు జాగ్రత్తలు పాటించాలి'

ప్రజాశక్తి - ఆదోని

ఉమ్రా యాత్రకు వెళ్లే వారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఆజం హాజా మసీదు ట్రస్ట్ ఛైర్మన్, న్యాయవాది మన్సూర్ అహ్మద్ తెలిపారు. బుధవారం ఆదోని పట్టణం నుంచి పవిత్ర రంజాన్ మాసంలో ఉమ్రా యాత్రకు బయల్దేరిన న్యాయవాదులు అద్నాన్, సన్నాన్‌ను శాలువా, పూలమాలతో ఆజం హాజా మసీదు ట్రస్ట్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా మన్సూర్ అహ్మద్ మాట్లాడారు. యాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని, ఇబ్బందులు తలెత్తినా, సమస్యలు ఎదురైనా సమాచారం ఇవ్వాలని సూచించారు. యాత్ర దిగ్విజయం కావాలని మత పెద్దలు ఖాలీద్ నిజామి, హఫీజ్, షబ్బీర్ అహ్మద్ ఆకాంక్షించారు.

'నేడు గ్రంథాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం'

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలోని శాఖా గ్రంథాలయంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి బి.గిరి బాబు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని 'గ్రంథాలయాల అభివృద్ధి - ప్రజల భాగస్వామ్యం' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు ఈ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. పాఠకులు, విద్యార్థులు, గ్రామస్తులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్, కార్యదర్శి పెద్దక్క, మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 44/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

K. Ravi Kiran మరియు 3 ఇతరులు .... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1. K. Ravi Kiran S/o. K.C.Rajanna, O/o. Bharath Gas Office, Gadivemula (M) Nandyal (Dist)
2. K. Sirisha Latha D/o. Chinna Rajanna School Assistant, ZPH School, ZPH School (K), Badinehal (Vi) Kowthlam (M), Kurnool Dist.
3. S. Srikanth S/o. S. Nagabhushanam School Assistant ZPH School Madire -3, Adoni (M) Kurnool (Dist.)
4. K.R.V. Praveen S/o. K. Chinna Rajanna Veterinary Assistant Surgeon, Veterinary Dispensary, C.Belagal (M), Kurnool (Dist)

...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 6,74,736/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 244/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

K. Pushpavathi మరియు 4 ఇతరులు .... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1. K. Pushpavathi W/o. T. Ayyanna r/o. H.No. 69-1, Telugupeta Joharapuram Kurnool (Dist)
2. T. Ayyanna S/o. T. Seshanna, Police Constable, I-Town, Police Station, Kurnool (Dist)
3. M. Santenna, S/o. M. Tirupal Police Constable, District, Armed Reserve Police, Kurnool (Dist)
4. S. Ravi Kumar, S/o. S. Somanna, Police Constable District Armed Reserve Police Kurnool (Dist)
5. D. Harshavardhan Goud S/o. D. Sreenivasulu, Police Constable, District Armed Reserve Police Kurnool (Dist)

...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 7,74,668/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహిళలకు బాసటగా వైఎస్ఆర్ ఆసరా

- ఎమ్మెల్యే ఎర్రకోట

ప్రజాశక్తి - నందవరం

వైఎస్ఆర్ ఆసరా మహిళలకు బాసటగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి తెలిపారు. బుధవారం నందవరం పంచాయతీ ఆవరణలో స్వయం సహాయక పొదుపు మహిళలకు వైఎస్ఆర్ ఆసరా పథకం మూడో విడత చేపట్టారు. మండలంలోని 648 గ్రూపుల్లో ఉన్న 6,410 మంది స్వయం సహాయక పొదుపు మహిళలకు వైఎస్ఆర్ ఆసరా పథకం మూడో విడత కింద మంజూరైన రూ.2,59,70,000 చెక్కును అందజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం భారతదేశ మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమర యోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాసంకల్ప యాత్రలో పొదుపు మహిళల కష్టాలు నేరుగా తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం విడతల వారీగా రుణ మాఫీ చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల డబ్బులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందరి ఇళ్లలో మరుగుదొడ్లు కచ్చితంగా కట్టించుకుని వాటిని ఉపయోగించుకోవాలన్నారు. టిడిపి హయాంలో నిధులు లేక నాగలదిన్నె బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయిందని, వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించారని తెలిపారు. రెండు నెలల్లో బ్రిడ్జిపై రాకపోకలను ప్రారంభిస్తామన్నారు. వైసిపి సీనియర్ నాయకులు లక్ష్మీ కాంత్ రెడ్డి, ఎంపిపి లక్ష్మీ దేవమ్మ, మండల కన్వీనర్ శివప్ప గౌడ్, హజ్ కమిటీ డైరెక్టర్ అథావుల్లా, ఎంపిడిఒ కృష్ణమూర్తి, జడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, తహశీల్దార్ రఘు వీర, సర్పంచులు విరుపాక్షి రెడ్డి, తోట సావిత్రి, కన్వీనర్ చాంద్, వైసిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, పేట శ్రీనివాస్ రెడ్డి, సురేష్ గౌడ్, శరత్ కుమార్, వెలుగు పథకం ఏరియా కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, ఎపిఎం వీరన్న పాల్గొన్నారు.



మహిళ సంఘాలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి

ఎల్ఐసి ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - ఆదోని

ఢిల్లీలో కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ ర్యాలీలో సిఐటియు, ఎఐకెఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ర్యాలీ జయప్రదమైందని ఐసిఈయు జనరల్ సెక్రటరీ రవిబాబు తెలిపారు. మద్దతుగా ఆదోనిలో ఎల్ఐసి కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఢిల్లీలో నిర్వహించిన ర్యాలీకి ఎంత ప్రాధాన్యత ఉందో ప్రతి ఒక్కరూ గమనించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా సతమతమై పోరాడుతున్న కార్మిక వర్గానికి, రైతులకు, శ్రామిక వర్గానికి అండగా నిలవడం ఎఐఐఈఎ సభ్యుడిగా నేర్చుకున్న పాఠం, పాటిస్తున్న సంప్రదాయం తప్పనిసరి అని చెప్పారు. ర్యాలీకి సంఘీభావంగా ప్రతి ఎల్ఐసి కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఐసిఈయు నాయకులు ప్రకాష్ ధర్మరాజు, నంజుందేశ్వర్, లియాఫి తరఫున జయభరత్ రెడ్డి, శంకయ్య గుప్త ఉన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని కిల్చిన్‌పేటలో జరిగిన అగ్నిప్రమాద బాధితురాలు బుజ్జమ్మ కుటుంబానికి ఆ వార్డు ఇన్‌ఛార్జీ బంగారు దుర్గప్ప బుధవారం చేయూతను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి, యువ నాయకులు వై.జయ మనోజ్ రెడ్డి ఆదేశాల మేరకు బాధితులను పరామర్శించి నిత్యావసర వస్తువులు బియ్యం, బ్యాళ్లు, మంచి నూనె, చక్కెరతోపాటు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం తరపున మరింత సహాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని చెప్పారు. సర్వం కోల్పోయిన తమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు ఎమ్మెల్యే అండగా ఉంటారని బంగారు దుర్గప్ప పేర్కొన్నారు.



నిత్యావసర సరుకులు అందిస్తున్న దుర్గప్ప

దేశ అమూల్యరత్నం జగ్జీవన్‌రామ్

- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి
- ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

భారతదేశ అమూల్యరత్నం డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగమణి తెలిపారు. బుధవారం యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.దావీదు మాట్లాడారు. దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన జగ్జీవన్‌రామ్ జీవితం రాజకీయ, సామాజిక, చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉందని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా ఆడిట్ సభ్యులు డి.కౌలన్న, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కె.శంకరయ్య, జిల్లా నాయకులు వై.రామాంజనేయులు, కె.లక్ష్మన్న, బి.నాగరాజు, గురుస్వామి, నాగజ్యోతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జి.నారాయణ, బి.రాఘవేంద్ర, పి.పెద్దారెడ్డి, డి.అల్లాబకాష్, జె.వీరభద్రయ్య, పి.శాంతి రాజు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, నాయకులు గువ్వల దొడ్డి ఆరెకంటి రవికుమార్ మాదిగ, సోగనూరు నతానియేలు మాదిగ, కంబాలదిన్నె జయరాజు మాదిగ, ఏసన్న మాదిగ, గంజహళ్లి బాబు మాదిగ, తిమ్మాపురం వెంకటేష్ మాదిగ, సోగనూరు ఉరుకుంద మాదిగ, మాదిగ విద్యార్థి సమాఖ్య నాయకులు గిరిపోగు దివాకర్ మాదిగ పాల్గొన్నారు. అలాగే టిడిపి కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు సుందర్ రాజు, రంగస్వామి గౌడ్, దయాసాగర్, మాబు పాల్గొన్నారు. అలాగే కోట్ల క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, ఆత్మ మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, మల్కాపురం పురుషోత్తం రెడ్డి, తెలుగు మహిళా నాయకులు గోకారమ్మ, టౌన్ నాయకులు కోడిగంటి శంకరన్న, ఎన్.సురేష్ కుమార్, కెఎండి.అబ్దుల్ జబ్బార్, రోజా ఆర్ఫ్ హుస్సేని, బెస్త హనుమంతు, సిద్ధ రామేశ్వర రెడ్డి, టిడిపి పట్టణ ముస్లిం, మైనార్టీ నాయకులు గోరాభాష, మహబూబ్ బాషా, మేటీ వలీ బాష, ఆఫ్గన్ వలిబాష, ఎస్సీ సెల్ నాయకులు దర్జీ మోషన్న, మాల మునిస్వామి, సాల్మన్, వన్నెల మోష, జాలవాడి ఏసన్న, జె.జయపాల్, 6వ వార్డు శంకర్, ఎన్.ఆదెన్న, టిడిపి మండల నాయకులు గుడికల్ కోలంట్ల వెంకటేష్, కె.తిమ్మాపురం బిటి.చిన్న హనుమంతు, కందనాతి మునెప్ప పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని స్టేట్ బ్యాంకు వద్ద కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ తాలూకా ఉపాధ్యక్షులు దండు ఖాజా, గ్రామ పెద్దలు బాల బ్రహ్మయ్య ఆచారి, కౌలుట్లయ్య నాయుడు, ఎంపిటిసి తాయప్ప, సిఐటియు నాయకులు బతకన్న, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు కృష్ణ, అడ్వకేట్ వెంకటేశ్వర్లు, అక్బర్, మదీనా పాల్గొన్నారు. **ఆదోని**లోని టిడిపి కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, తిమ్మారెడ్డి బస్టాండ్ దగ్గర జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, రంగన్న, బుద్ధారెడ్డి, లక్ష్మీనారాయణ, జై రామ్, వెంకటేష్, వల్లమన్న, జై కుమార్, జగదీష్, చిట్టిబాబు, రామకృష్ణ, మురళీ, రామలింగ, బాలాజీ, శ్రీనివాస్ ఆచారి, బాలరాజు, నర్స, పర్ష ఫక్కీరప్ప, ఈరన్న, నాగరాజ్, రామాంజి, శంకర్, మహానంది, పర్ష, సుబ్బు, మారెన్న ఉన్నారు. అలాగే పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిమ్మారెడ్డి బస్టాండ్ దగ్గర బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు విద్యుత్ ఉద్యోగులు నివాళులర్పించారు. డివిజన్ కార్యదర్శి టి.వీరరాజు, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ చెన్నయ్య, ఎఇ సంతోష్ నాగేంద్ర ఉన్నారు. మిల్టన్ గ్రామర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కరస్పాండెంట్ రమేష్ బాబు, సిఇఒ వెంకటేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్‌టియు, యుటిఎఫ్, ఎంఆర్‌పిఎస్, బీసీ ఫెడరేషన్, వైసిపి నాయకులు తిమ్మారెడ్డి బస్టాండు వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్‌టియు నాయకులు నాగరాజు, లోకేనాయక్, రమేష్ నాయుడు, నరసింహులు, వీర చంద్రయాదవ్, రవి, సుంకన్న, రామాంజి, యుటిఎఫ్ నాయకులు సునీల్ కుమార్, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, సుధాకర్, నరసయ్య గౌడ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు బండారి హనుమంతు, గిడ్డయ్య, వైసిపి నాయకులు దేవా, శ్రీలక్ష్మి, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు, దేశెట్టి ప్రకాష్, ధణాపురం శేషన్న, షేక్షావలీ ఉన్నారు. **చిప్పగిరి** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డిటి గుండాల నాయక్, సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి, రెవెన్యూ కార్యదర్శులు ఈరన్న, పెద్దన్న, కిష్టప్ప పాల్గొన్నారు. **మంత్రాలయం** ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.జయరాజు, జైభీమ్ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న మాదిగ, నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్ మాదిగ, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ సన్నకి కర్రెన్న మాదిగ, వైహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు వై. వీరేష్, కెవిపిఎస్ మండల కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు. **హొళగుంద**లోని సీజనల్ హాస్టల్‌లో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రెసిడెంట్ సిహెచ్.నాగరాజు మాట్లాడారు. ఉపాధ్యాయులు సోయబ్, దుర్గయ్య పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న నాగమణి

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 241/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

T. Ayyanna మరియు 3 ఇతరులు .... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1. T. Ayyanna S/o. T. Seshanna, Police Constable, 1 Town Police Station, Kurnool.
2. S. Ravi Kumar S/o. S. Somanna, District Armed Police Constable, Kurnool District.
3. S. Firoz S/o. S. Rasheed, District Armed Police Constable, Kurnool District.
4. B. Charan Tej, S/o. B. Narasimhulu, Police Constable, 2 Town Police Station, Kurnool District.

...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 5,76,273/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 250/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

A. Venkateswaramma మరియు 8 ఇతరులు .... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 9 గురికి నోటీసులు

1. A. Venkateswaramma W/o. A. Venkatanna r/o. H.No. 3-127, Santhosh Nagar, Kurnool Dist.
2. U. Srinivasulu S/o. U. Narayana School Assistant, ZPH School, Dinnedevarapadu (V), Kurnool Dist.
3. P. Chinna Palaiah, S/o. P. Ayyanna, SG Teacher, Mandal Parishad School, Talasapuram (V), Kurnool Dist.
4. G. Habeebulla S/o. G. Mahaboob Miah, School Assistant, ZPH School Peddapadu (V), Kurnool Dist.
5. S. Somanna S/o. S. Somanna Head Master Mandal Parishad School, B.C. Colony, Kallur (M) Kurnool Dist.
6. B. Prasad S/o. B. Ranganna School Assistant ZPH School, C. Belagal Kurnool Dist.
7. V. Maddilety S/o. V. Maddaiah Manager School Assistant ZPH School, Peravalli (V), Maddikera Taluka, Kurnool Dist.
8. P. Lakshmi Rangaiah S/o. P. Suravaiah School, Assistant ZPH School, Kallur (M) Kurnool Dist
9. A. Raja Sekhar, S/o. A. Sunkanna School Assistant, ZPH School Pettinikota (V), Kurnool Dist.

...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 7,97,424/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 9 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటీ రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

ప్రతిభ హైస్కూల్‌లో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - కౌతాళం

రంజాన్ మాసం సందర్భంగా మదీనా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభ హైస్కూల్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బుధవారం ప్రతిభ హైస్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష, సెక్రటరీ మైనుద్దీన్, స్థానిక మదీనా మజీద్, నురానీ మజీద్, మజీద్ ఏ అక్స వచ్చిన ముస్లింలకు స్వాగతం పలికి ఇఫ్తార్ విందు ఇచ్చరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోజా (ఉపవాసం) ఉన్న వారికి ఈ మాసంలో భోజనాలు చేయించడం మంచిదని తెలిపారు. ఈ విందు ద్వారా సోదర భావం పెంపొందడమే కాకుండా, అందరూ సమానమే అనే భావన కలుగుతుందన్నారు.



ప్రతిభ హైస్కూల్‌లో ఇఫ్తార్ విందు ఇస్తున్న యాజమాన్యం

SRI RAGHAVENDRA B.Ed. COLLEGE
Plot No:- 1336, Maruthi Estate-2, Near Nannuru Toll plaza, Nannuru-518002, Orvakal Mandal, Kurnool Dt.


SPOT & MANAGEMENT Seats are Available-2022-2024

"Two Years B.Ed Course in All Subjects Spot & Management Seats are Available(2022-24)"

Eligibility: Any Degree (B.A/B.Sc/B.Com/B.C.A/B.B.M./B.E./B.Tech.) , OC-50%,BC,SC,ST-45% of Qualifying Examination. Last Date (to receive applications) :10.04.2023 With EDCET(or) Without EDCET

Cell: 9440756127 CORRESPONDENT

ప్రజాశక్తి
గురువారం 06 ఏప్రిల్ 2023






మంత్రి అంబటి రాంబాబుకు స్వాగతం పలుకుతున్న ఇఒ, అర్చకులు, వేద పండితులు

జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడవాలి

- ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకుని సొసైటీకి ఆదర్శంగా నిలవాలి
- ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నంద్యాలలో బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళ్లు అర్పిస్తున్న ఎంపీ,

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాబు జగ్జీవన్ రావు 116వ జయంతి పురస్కరించుకుని స్థానిక ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని ఆయన విగ్రహానికి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, డిఆర్ఒ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, సంక్షేమ శాఖ డిడి చింతామణి, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం విక్టోరియా రీడింగ్ రూమ్‌లో డిఆర్ఒ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశాన్ని అతిధులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాజకీయంగా సుదీర్ఘకాలం 33 సంవత్సరాల పాటు అన్ని శాఖల్లో మంత్రిగా పదవులు అలంకరించి దేశానికి చేసిన సేవ చిరస్మరణీయమన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు వివక్షతకు గురైన బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహెూన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సొసైటీకి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, వివిధ సంఘాల నాయకులు సివి సుబ్బయ్య, దండు వీరయ్య మాదిగ, బిసి సుబ్బరాయుడు, కొమ్ముపాలెం శ్రీనివాసులు, రాముడు, జి. బాలస్వామి, సాంబశివుడు, లక్ష్మన్న, కోల కళ్యాణ్, బెల్లం రాజకుమార్, కేదం శ్రీనివాసులు, రాజు నాయక్, బాలా నాయక్, బాలస్వామి, గుంతనాలగిరి, వైసీ పుల్లయ్య, కొమ్ము పాలెం సునీల్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎన్.రమేష్, ఎస్.దిలీప్ రాజు, చిటికెల సలోమి, అశోక్ నాయక్, మమతారెడ్డి, ఎన్.శ్రీనివాసులు, మహేశ్వరమ్మ, రవికుమార్, గుండాల ఈశ్వరయ్య, అమృతరాజ్, మహిళా సంఘం సభ్యులు లక్ష్మీ, శోభారాణి, దళిత మహిళా లీడర్ చెన్నమ్మ, ప్రహల్లాద, ఎస్సీ వెల్ఫేర్ ఎంప్లాయిస్ చింతలయ్య, చింతల మోహన్ రావు, ప్రసాద్, కొట్టు దాసు, ఆనందరావు, గాజులపల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** సుండిపెంటలోని ఐటిడిఎ గిరిజన సంక్షేమ కార్యాలయంలో ఐటిడిఎ పిఒ డాక్టర్ బి.రవీంద్రారెడ్డి, ఎపిఒ మురళీధర్‌లు నివాళు లర్పించారు. కార్యాలయ మేనేజరు శేషగిరిరావు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో నివాళు లర్పించారు. తెలుగు విశ్వ విద్యాలయం డీన్ ముసుగు శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరం ఆదర్శ పాఠశాలలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు అధ్యక్షతన నివాళి అర్పించారు. **పాణ్యం :** స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పాణ్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు రామినేని రాజునాయుడు, పెరుగు శివకృష్ణ యాదవ్, వనం వెంకటాద్రి, దేవదత్తు, లాయర్ బాబు, ఎంపీటీసీ రంగరమేష్, ఇప్పా సుధాకర్, విజయ్, చల్లా సురేష్ బాబు, మిద్దె వెంకట నాయుడు, బాలకృష్ణ నాయక్, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కోటయ్య ఆధ్వర్యంలో, స్థానిక ఆర్‌సిఎం పాఠశాల ఆవరణలో ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు వేణుగోపాల్ మాదిగ, బిసి సంఘం కార్యాలయంలో టిడిపి నంద్యాల జిల్లా బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. **ఆళ్లగడ్డ :** ఉయ్యాలవాడలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, ఎంపీడీవో నివాళు లర్పించారు. సీనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. **కొత్తపల్లి :** కొత్తపల్లిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి మండల నాయకులు నాగరాజు, కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డిలు నివాళు లర్పించారు. నాగన్న, మద్దిలేటి, లింగస్వామి పాల్గొన్నారు. **కోవెలకుంట్ల :** ఎపి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ తిమ్మారెడ్డి **(మిగతా 6వ పేజీలో..)**

శ్రీశైల క్షేత్రంలో మంత్రి అంబటి

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రాన్ని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సమేతంగా బుధవారం సందర్శించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మంత్రి కుటుంబ సమేతంగా ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగానే దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేద పండితులు సాంప్రదాయపదంగా స్వాగతం పలికారు. అనంతరం మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత భ్రమరాంబ దేవిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని వేద ఆశీర్వచనం మండపంలో వీరికి వేద పండితులు ఆశీర్వచనం పలికారు. శేష వస్త్రాలను, ప్రసాదాలను, జ్ఞాపికను దేవస్థానం ఈవో అందజేశారు.

శ్రీశైలం డ్యామ్‌ను సందర్శన

శ్రీశైలం ప్రాజెక్టు : మంత్రి అంబటి రాంబాబు స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం శ్రీశైలం డ్యామ్‌ను కుటుంబ సమేతంగా సందర్శించారు. డ్యాం అధికారులతో నీటి నిల్వలు, పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఇరిగేషన్ శాఖ డీఎస్పీ గంగాధర్ రెడ్డి, ఏఇలు నరసింహ, తంగరాజు, ఎస్పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

సునీత్ చోప్రా మృతి తీరని లోటు : వ్యకాసం

ప్రజాశక్తి - ఆత్మకూర్

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘంలో సుదీర్ఘకాలం పాటు సహాయ కార్యదర్శిగా, వ్యవసాయ కూలీల పోరాటాలకు అండగా నిలిచిన కామ్రేడ్ సునీత్ చోప్రా హఠాన్మరణం వ్యవసాయ కార్మిక ఉద్యమానికి తీరనిలోటని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.స్వాములు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సుదర్శన వర్మ స్మారక భవనంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సునీత చోప్రా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కామ్రేడ్ సునీత చోప్రా ఉన్నత చదువులు చదివి కష్టజీవుల విముక్తి కోసం జీవితాంతం భుజానికి ఎత్తుకున్న జెండాను దించకుండా అవిశ్రాంతంగా పోరాడిన గొప్ప నాయకుడని తెలిపారు. ఆయన ఆశయ సాధన



సునీత్ చోప్రా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కోసం వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు నిశ్చయంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు డాలు వెంకటేశ్వర్లు, జోసెఫ్ చంద్రశేఖర్, రైతు సంఘం మండల అధ్యక్షులు మాభాషా, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు సురేంద్ర, సిఐటియు నాయకులు ఇస్మాయిల్, రవి, మల్లయ్య, సమతా సైనిక్ దళ్ నందికొట్కూరు అధ్యక్షులు సగినేల సురేష్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ ర్యాలీలో జిల్లా నాయకులు

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఎఐకెఎస్ అఖిలభారత కిసాన్ మోర్చా బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన ర్యాలీలో ఎపి రైతు సంఘం ఆత్మకూరు నాయకులు పాల్గొన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు వి.సుబ్బరాయుడు, పద్మావతమ్మ, జిల్లా నాయకులు ఎన్.ప్రసాద్, రైతు సంఘం సీనియర్ నాయకులు రామసుబ్బయ్య, సిఐటియు నాయకులు జి రాము, నాగేశ్వరరావు, వెంకటరమణ, సాజిత్, భరత్, ఎర్రమళ్ళ నాయుడు, శేషన్న, ఆంజనేయులు, ఏసన్న, దేవకుమార్, మహిళలు పాల్గొన్నారు.



బస్సు యాత్ర ద్వారా ఢిల్లీకి చేరుకున్న ఆత్మకూర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు



రంజాన్ వేళలు
గురువారం
ఇఫ్తార్ : 6 : 36
శుక్రవారం
సహేరి : 4 : 46

దేశానికి మోడీ తీరని ద్రోహం

- ప్రజా వ్యతిరేక విధానాలపై 14 నుండి 20 వరకు విస్తృత ప్రచారం
- సిపిఎం, సిపిఐ నేతలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

దేశానికి, రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తుందనిసిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు టి. రమేష్ కుమార్, ఎన్. రంగ నాయుడులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, నిరంకుశ పాలనపై జిల్లా వ్యాప్తంగా ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు వామపక్షాల ఆధ్వర్యంలో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రచార కార్యక్రమం నిర్వహణ సన్నాహక సమావేశం బుధవారం ఎన్‌జిఓస్ కాలనీలోని సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలను దోచుకోవడం తప్ప ఎటువంటి మేలు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ఎండగట్టడానికి ఈ ప్రచార క్యాంపెయిన్ చేపడుతున్నామని తెలిపారు. బిజెపి కార్పొరేట్, మతోన్మాద విధానాలను ప్రజలకు తెలియజేయాలని, ఆర్థిక విధానాలు, అధిక ధరలు, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, జీఎస్టీ బారాలు ఇవన్నీ ప్రజల మీద విలయతాండవం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాల వల్ల సామాన్య మానవుడు బతికే పరిస్థితుల్లో లేడన్నారు. దేశంలో రాఫెల్, ఆదాని కుంభకోణం, రాజ్యాంగంపై దాడి జరుగుతుందని అన్నారు. రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం చేస్తున్న విద్రోహాన్ని ఎలుగెత్తి చాటాలన్నారు. ప్రత్యేక హెూదా, విజన హామీలు అమలు ఇంతవరకు అమలు చేయకపోవడం దారుణమన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రాజధాని నిర్మాణం వెనకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకపోవడం వీటన్నిటిపైన ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండ గట్టాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా షరతులు విధించి వివిధ అదనపు భారాలు మోపిందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో మతో న్మాదం పెరిగిపోతుందని, మైనార్టీలపై, దళితులపై దాడులు జరుగుతున్నా వైసిపి నోరు ఎత్తడం లేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంపై దాడి జరుగు తుందని అన్నారు. భారతదేశం మోడీ–అమిత్– ఆదాని కంపెనీలాగా మారుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకుపోయి దేశాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రచార క్యాంపియన్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలో 2 కోట్ల 24 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు బుధవారం ప్రారంభించారు. పట్టణంలోని 2, 5, 11వ వార్డులలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నివాసంలో 'జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల పట్టణ అభివృద్దే ధ్యేయంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఖాదర్ బాద్ నర్సింగరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 94 లక్షలతో నూతన తరగతి గదులు, టాయిలెట్స్ నిర్మాణం, పలు తరగతి గదులకు మరమ్మతులను చేపట్టే కార్యక్రమానికి భూమి పూజ చేశామన్నారు. అభివద్ధి జరగలేదని చెబుతున్న ప్రతిపక్ష నాయకులు, ఎల్లో మీడియా నంద్యాలలో చేసిన, చేస్తున్న అభివృద్ధిని చూడాలని, వాటిని కూడా ప్రజలకు తెలియజేయాలని హితవు పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నీ సా, వైస్ చైర్మన్ పామ్ షావలి, ఫుడ్ ప్రాసెసింగ్ చైర్మన్ డాక్టర్ కల్లూరి రామలింగారెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు సాదిక్, ఆరిఫ్ నాయక్, తమీం, నాయకులు రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.



నూతన తరగతి గదులను మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

తూతూమంత్రంగా గ్రామసభ

- కేవలం కొద్ది మంది రైతులు మాత్రమే హాజరు

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలంలోని శివవరం గ్రామంలో వైయస్సార్ జగనన్న శాశ్వత భుహక్కు – భూ రక్షా సర్వేకు సంబంధించిన గ్రామసభను అధికారులు బుధవారం తూతూ మంత్రంగా నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న భూ హక్కు – భూ రక్ష పథకం రైతులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఈ సభను నిర్వహించే ముందు గ్రామంలోని రైతులకు సమాచారం అందించాల్సి ఉంది. కానీ అలా చేయకుండా అధికారులు గ్రామసభ రోజే గ్రామంలో దండోరా వేయడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని రైతులు తెల్లవారుజాము నుండే పనుల కోసం పొలాలకు వెళ్లారు. సభ జరిగే రోజే దండోరా వేయడంతో రైతులకు సమాచారం తెలియక కేవలం కొద్ది మంది రైతులు మాత్రమే సభకు హాజరయ్యారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం చేపట్టే జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకాన్ని రైతులకు ముందస్తుగా సమాచారం అందించాలని మండల రైతులు కోరుతున్నారు. రైతులు కొద్దిమంది మాత్రమే సభకు హాజరు కావడంతో అధికారులు కూడా సభను కొద్దిసేపు నిర్వహించి వెనుదిరిగారు. ఈ విషయంపై తహశీల్దార్ శ్రీనివాసులును వివరణ కోరగా వ్యవసాయ పనుల కాలం కావడంతో రైతులు కొద్దిమంది మాత్రమే హాజరయ్యారని, మరొకసారి అదే గ్రామంలో ఈ పథకాన్ని నిర్వహించేందుకు సభను ఏర్పాటు చేస్తామని, ముందస్తుగా రైతులకు సమాచారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



కొద్దిమంది రైతులతోనే నిర్వహిస్తున్న గ్రామ సభ

జిల్లా స్థాయి చెస్ క్రీడాకారుల ఎంపిక పోటీలు

ప్రజాశక్తి - నంద్యాల : బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జిల్లాస్థాయి సీనియర్ చదరంగం క్రీడాకారుల ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తిరుపతిలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఇందులో విజేతలుగా నిలిచిన వారు నంద్యాల జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ రామ సుబ్బారెడ్డి, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ ఇమామ్ హుసేన్, ఆర్బిటర్లు సుజాత, రవి నాయక్ పాల్గొన్నారు.

బండ లాగుడు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని సంత జూటూరు గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు భూమా జయరాం రెడ్డి, వైసిపి నాయకులు శివశంకర్, సుధాకర్, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఎద్దుల బండ లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డిలు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు శ్రమను మరిచిపోయి ఈ ఎద్దుల బల ప్రదర్శన పోటీల్లో పాల్గొనడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని అన్నారు.

టిడిపి నుండి వైసిపిలోకి చేరిక : సంత జూటూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. టిడిపికి చెందిన దేరెడ్డి కృష్ణారెడ్డి, బారెడ్డి శంకర్ రెడ్డి, బోయ వెంకటరమణ, అన్నెపోగు కొత్తురయ్య, అన్నెపోగు రమేష్, అన్నెపోగు సునీల్, వీరబోగు వెంకటేశ్వర్లు, వీరబోగు రాణా ప్రతాప్, వీరబోగు కిరణ్ కుమార్‌తో మరికొందరు వైసిపిలో చేరారు. కార్యక్రమంలో నాయకులు కొంగిస శివశంకర్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





కొత్త కొట్టాల కాలనీ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

డ్రైనేజీ సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల హైస్కూల్ పక్కనే ఉన్న కొత్త కొట్టాల కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పరిష్కరించారు. బుధవారం కొత్తకోట కాలనీలో ఎమ్మెల్యే పర్యటించి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. వెంటనే ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడారు. కోటి రూపాయల నిధులతో త్వరగా పనులు ప్రారంభించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని సూచించారు. అనంతరం భవిష్య స్కూల్లో జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగంగ ఆయకట్టు కింద రైతులకు ఈనెల 30వ తేదీ వరకు సాగునీరు ఇచ్చేలా చూస్తామని హామీనిచ్చారు. ఈ నెల 7 నుండి 20వ తేదీ వరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శిల్ప భువనేశ్వర్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మాజీ ఎంపిపి దేసు వెంకటరామిరెడ్డి, ఎంపిడిఒ వాసుదేవ గుప్త, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె : అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోకి నారా లోకేష్ యువగళం పాదయాత్ర బుధవారం ప్రవేశించిన సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. అలాగే నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ ఫరూక్, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డిలు నారా లోకేష్‌ను కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. **బేతంచెర్ల :** అనంతపురం జిల్లా ఉరవకొండలో కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో టిడిపి బేతంచెర్ల పట్టణ కార్యదర్శి షేక్షావలి చౌదరి, సీనియర్ నాయకులు మద్దిలేటి రెడ్డి, రామ్మూర్తి, సెటిల్మెంట్ శెట్టిలు పాల్గొని మద్దతు తెలిపారు.



యువగళం లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



బస్ షెల్టర్ లేని పొట్టి శ్రీరాములు కూడలి

బస్ షెల్టర్ కరువు

- నిలువ నీడ లేక ప్రయాణికుల అవస్థలు

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె టౌన్‌లోని పాత బస్టాండ్ పొట్టి శ్రీరాములు విగ్రహం కూడలిలో తాడిపత్రి, కోయిలకుంట్ల, జమ్మలమడుగు, పొద్దుటూరులకు వెళ్లే ప్రయాణికులకు నిలవడానికి బస్‌షెల్టర్, నీడ లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. పొట్టి శ్రీరాములు కూడలిలో అవుకు, కొలిమిగుండ్ల, తాడిపత్రి, కోవెలకుంట్ల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరులకు వెళ్లేందుకు ప్రజలు బస్సు కోసం ఎదురుచూస్తుంటారు. వేసవికాలంలో మండుటెండలో నిలవడానికి నీడ లేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ సర్కిల్‌లో బస్సుల కోసం చిన్న పిల్లల్లు, వృద్ధులు, బాలింతలు, గర్భిణులు కూర్చోవడానికి కుర్చీలు లేక, నిలవడానికి నీడ లేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పొట్టి శ్రీరాములు కూడలిలో ప్రయాణికులకు కూర్చోవడానికి కుర్చీలు, నిలబడడానికి రేకులతో షెల్టర్ ఉండేది. కానీ ఇప్పుడు అవి లేక ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆర్టీసి అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పొట్టి శ్రీరాములు సర్కిల్‌లో ప్రయాణికులు నిలబడడానికి నీడ, కూర్చోవడానికి కుర్చీలను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

'అరకొర సౌకర్యాల నడుమ పరీక్షలు' కథనానికి స్పందన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అరకొర సౌకర్యాలు నడుమ పరీక్షలు ప్రారంభం అనే శీర్షికన ఈ నెల 3న ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తకు జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించారు. వెంటనే ఆ పరీక్షా కేంద్రాన్ని డిఇఒ అనురాధ సందర్శించి వసతులపై ఆరా తీశారు. ఎస్‌పిజి పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో ఫ్యాన్‌లు, గదుల్లో వెలుతురు లేకపోవడం వంటివి గుర్తించారు. వెంటనే హెచ్ఎం ద్వారా ఫ్యాన్‌లు, లైట్లు వేయించారు.

ఘనంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - మహానంది

మండలం గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ అర్చకులు రంగాచార్యులు, భాను ప్రసాద్ చార్యులు స్వామి అమ్మవార్లకి విశేష పూజలు నిర్వహించారు.

జగ్జీవన్ రామ్ అడుగుజాడల్లో నడవాలి


బనగానపల్లె : నివాళ్లులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు


ఆత్మకూరు : నివాళ్లులర్పిస్తున్న సిపిఎం నాయకులు

(5వ పేజీ తరువాయి...) నివాళులర్పించారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి శ్రీపతి, జిల్లా కార్యదర్శి ఆర్ శివప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నీరజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎంఇఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ ఎన్.ప్రతాప్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మూలింటి పెద్ద మునయ్య నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా సహాధ్యక్షులు కే సత్య ప్రకాశం, మండలాధ్యక్షుడు ఎన్ ప్రతాప్, గౌరవ అధ్యక్షులు బి సుధాకర్ ,జిల్లా ఆడిట్ మెంబర్ యు.దస్తగిరి, జిల్లా కౌన్సిలర్లు ఎన్ సతీష్ కుమార్, వై మనోహర, పీవీ నాగరాజు, కే గోపాల్‌లు నివాళులర్పించారు. అలాగే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం డి.దస్తగిరి, ఉపాధ్యాయులు, సిబ్బంది నివాళులర్పించారు. **ఆళ్లగడ్డ:** పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ గాండ్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఆర్ఐ ప్రసాద్ విఆర్వోలు సంజీవ రాయుడు, తులసి, కిషోర్, సుబ్బారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, నరసయ్య, వెంకటపతి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** పట్టణంలోనిఎంపిడిఒ కార్యాలయంలో సూపరెడ్డెంట్ దస్తగిరి బాబు, ఈఓఆర్‌డి రంగనాయక్‌లు నివాళులర్పించారు. డోన్-బనగానపల్లె క్రాస్ రోడ్డులో జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజయ్య మాదిగ, మాల మహానాడు రాష్ట్ర నాయకులు మేకల నాగరాజు నివాళులర్పించారు.

సిపిఎం ఆధ్వర్యంలో..

ఆత్మకూరు : తొలితరం దళిత నేత, సమతా వాది, సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్, ప్రజానాట్యమండలి నాయకులు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీనియర్ పాత్రికేయులు కెజె చంద్రశేఖర్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు డి.వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పట్టణ నాయకులు డి.రామ్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు. బాబు జగజీవన్ రామ్ చిన్ననాటి నుంచే అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఎన్,స్వాములు, ఏ.సురేంద్ర, షేక్ ఇస్మాయిల్, మండల నాయకులు మాభాష, నాయకులు గణపతి, మల్లయ్య, రవి, చెన్నయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన

- ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్


కొలిమిగుండ్ల : చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి. బుధవారం కొలిమిగుండ్లలోని శ్రీసాయి సదన్ కళ్యాణ మండపంలో మండల అధ్యక్షులు నాగవేణి అధ్యక్షతన వైఎస్ఆర్ ఆసరా 3వ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ అధ్యక్షులు ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, సచివాలయాల కన్వీనర్ మొలక రాజారెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డిన ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు పులి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్‌లు మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర.పేదలకు మంచి చేసే విషయంలో ఏనాడూ వెనకడుగు వేసిందని లేదన్నారు. అనంతరం 915 మహిళా సంఘాలకు 4 కోట్ల 95 లక్షల 66 వేల 842 రూపాయలు మెగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఏబిఎన్ తిరుపాల్రెడ్డి, ఎంపీడీవో సుబ్బరాజు, మహిళా సమైక్య అధ్యక్షురాలు మునేశ్వరి, ప్రభావతి, సర్పంచులు రాముడు, గురువి రెడ్డి, రామాంజనేయులు, ఎంపీటీసీలు, మండల ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, తలారి వెంకటరమణ, వైసీపీ నాయకులు తిమ్మారెడ్డి, పొదుపు మహిళలు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని నంద్యాల మునిసిపల్ చైర్మన్ షేక్ మాబున్నిసా పేర్కొన్నారు. పట్టణంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో 6, 21వ వార్డుల్లో సంబంధిత వార్డు కౌన్సిలర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా మూడో విడత వారోత్సవాల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పొదుపు సంఘాల మహిళలకు వైయస్సార్ ఆసరా చెక్కును అందజేశారు. కౌన్సిలర్ పురంధర్, వార్డు ఇంచార్జి అమృతరాజ్, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, కో-ఆప్షన్ మెంబెర్స్ సుబ్రమణ్యం, సలాముల్లా, స్టేట్ దృశ్యకళల డైరెక్టర్ సునీతా అమృతరాజు, మెప్మా సిఎంఎం విజయ భాస్కర్ రెడ్డి, సిఓలు నాగ రాణి, బిందు, సాగర్, సరళ, ఆర్‌పిలు పాల్గొన్నారు. **పాములపాడు :** మహిళల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. బుధవారం పాములపాడు జెడ్పిహెచ్ హైస్కూల్ ఆవరణంలో ఐకెపి వెలుగు ఆధ్వర్యంలో ఏరియా కోఆర్డినేటర్ పుల్లయ్య, ఏపిఎం అనురాధ సమక్షంలో మండల పొదుపు మహిళలకు మూడో విడత ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆర్థర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 768 స్వయం సహాయక సంఘాలకు ఆసరా పథకం కింద రూ. 4 కోట్ల 93 లక్షల 78 వేల 247లు పంపిణీ చేశారు. పొదుపు మహిళల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆర్థర్ సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మహిళలు ఎమ్మెల్యేను దుశ్శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాములపాడు ఎంపీపీ సరోజినీ వర్ధినియా, ఎంపిడిఒ సుమిత్రమ్మ, డిప్యూటీ తహశీల్దార్ వెంకటరమణ, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి నాయకులు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.


నంద్యాల : మాట్లాడుతున్న చైర్మన్ షేక్ మాబున్నిసా


పాములపాడు : చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

'జగనన్నే మా భవిష్యత్తు' పోస్టర్ ఆవిష్కరణ


నంద్యాల : 'జగనన్నే మా భవిష్యత్తు' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ నెల 7 నుంచి చేపట్టే 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించడంలో భాగంగా బుధవారం నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కౌన్సిలర్లు, నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణతో పాటు వీడియోను మీడియాకు ప్లే చేసి చూపించారు. **బనగానపల్లె :** ఈనెల 7వ తేదీ నుంచి 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఈ నెల 7న రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్చార్జిల ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. గ్రామ సచివాలయ పరిధిలో ముగ్గురు కన్వీనర్లు, వాలంటరీలు, గృహ సారథులు అందరూ కలిసి ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను సవివరంగా తెలియజేయాలన్నారు. అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే వారిని కూడా ఈ నెల 13న జగనన్నకు చెబుతామనే కార్యక్రమం ద్వారా నేరుగా సిఎం తెలియజేస్తామన్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆ కుటుంబ సభ్యుల మొబైల్ నెంబర్ నుండి 82960 82960 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని తెలిపారు. 2024 సంవత్సరంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలంటే అహర్నిశలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, సైకిల్ షాప్ మహబూబ్ వలి, రామవరం గ్రామ సర్పంచ్ మనోహర్ యాదవ్, జొలదొరాశి శంకర్ రెడ్డి, గులాంనబీ పేట రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** నియోజకవర్గంలో ఈనెల 7 నుంచి 17 వరకు కొనసాగనున్న జగనన్నే మా నమ్మకం కార్యక్రమానికి సంబంధించి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల బ్రిజెంద్రారెడ్డి పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, ఆళ్ళగడ్డ టౌన్ కన్వీనర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, సింగం వెంకటేశ్వర రెడ్డి , పడకండ్ల నాయకులు బద్రి సుధాకర్ రెడ్డి, మాదం చెన్నయ్య, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.


బనగానపల్లె : కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే


ఆళ్లగడ్డ : పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

ఆళ్లగడ్డలో నీచ రాజకీయాలు : మాజీ మంత్రి

ప్రజాశక్తి - చాగలమర్రి

రెండు తెలుగు రాష్ట్రాల్లోనే ఆళ్లగడ్డ అంటేనే గతంలో మంచి గుర్తింపు ఉండేదని, ముక్కుసూటిగా ఉంటారని, ప్రజలకు సేవచేస్తారన్న పేరును కాస్తా అధికారంలోకి వచ్చిన వారు నీచ, డబ్బు రాజకీయాలుగా మార్చారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు. బుధవారం చాగలమర్రి పట్టణంలోని భూమానగర్ కాలనీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పరిస్థితి చూస్తే జాలి వేస్తుందన్నారు. ప్రస్తుతం పర్యటిస్తున్న సమయంలో తెలుసుకున్న ప్రతి సమస్యనూ అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్బాషా, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు, నంద్యాల బీసీ సెల్ స్పోర్ట్సర్సన్ సల్లా నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి హనీఫ్, నాయకులు కొలిమి ఉసేన్ వలి, కొలిమి షరీఫ్, మౌలాలి, గఫార్, షాబుల్, శేఖర్రెడ్డి, సురేంద్ర, శేఖర్, సుబ్బయ్య, సూరి, అబ్దుల్లా, నారాయణరెడ్డి, గురుశేఖర్రెడ్డి, రామసుబ్బయ్య, నాగుర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీమంత్రి భూమా అఖిలప్రియ

'ఉపాధి'ని రక్షించుకుందాం : వ్యకాసం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ : జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందామని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి డేవిడ్‌లు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సింగవరం గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కూలీలకు రోజు వేతనం 600 ఇవ్వాలని, 200 పని దినాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విలేకరికి గాయాలు

ప్రజాశక్తి - కోవెలకుంట్ల : రోడ్డు ప్రమాదంలో రాయలసీమ కలం దినపత్రిక విలేకరి హుస్సేనప్పకు తీవ్ర గాయాలైన ఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలు.. ఉసేనప్ప ఆటోలో కుటుంబ సమేతంగా కడప నుంచి ఇంటికి వస్తుండగా ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లి వద్ద అదుపు తప్పి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఉసేనప్పకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

టిడిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి - అవుకు : అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త పువ్వాడి సుబ్రహ్మణ్యం (57) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. పువ్వాడ సుబ్రహ్మణ్యం టిడిపి ఐవి పక్కీర రెడ్డికి ఆంతరంగిక కార్యదర్శిగా పని చేసేవారు. ఆయన మృతి విషయం తెలియగానే ఐవి పక్కిరా రెడ్డి, ఐవి ఉగ్ర సేనారెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ అక్కడికి చేరుకుని నివాళులు అర్పించారు.

టిడ్కో గృహాలు ఏమయ్యాయి..?

- ప్రభుత్వంపై ప్రజా సంఘాల నేతల ఆగ్రహం

ప్రజాశక్తి - నంద్యాల

గత తెలుగుదేశం ప్రభుత్వం నంద్యాల, కర్నూలు, ఆదోని కేంద్రాలలో నిర్మించిన టిడ్కో గృహాలు ఏమయ్యాయని రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు వైయస్సార్ ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం స్థానిక సాయిబాబా నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఒంటి వెలుగుల సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, టిడిపి జిల్లా నాయకులు శ్రీరాములు, కాంగ్రెస్ పట్టణ నాయకులు చింతలయ్యలు మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వం 90 శాతం నిర్మించిన గృహాలకు అన్ని వసతులు కల్పించి అర్హులైన వారికి ఇవ్వాలన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జగనన్న కాలనీ, వైయస్సార్ కాలనీల్లో ప్రజలందరికీ ఇసుక, కంకర, కడ్డీలు ఉచితంగా సప్లయ్ చేసి ప్రభుత్వమే నిర్మించి అందజేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ కోనేరు రంగారావు కమిటీ చేసిన తీర్మానాలను అమలు చేయాలని కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటియుసి కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.167/2020

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి తరుపున బ్రాంచి మేనేజర్, రామాపురం.
...పిటిషనర్/వాది

// వర్సెస్ //

1.జె.విజయలక్ష్మి మరియు 02 ఇతరులు
...రెస్పాండెంట్/ ప్రతివాదులు

దావా సమను కొరకు

పై నెంబరు దావాలోని రెండవ ప్రతివాదికి వ్యతిరేకముగా వాది పై కోర్టులో దావా మొత్తం రూ. 1,40,545/- మరియు దావా ఖర్చులు రాబట్టుటకొరకు దావా దాఖలు చేసి యున్నారు. మీరు దావా నందు 28.06.2023వ తేదిన ఉదయం.10.30 గంటలకు పై కోర్టు యందు స్వయంగా గాని, వకీలు ద్వారాగాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా ను మీ పరోక్షంగా తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
వాయిదా తేది: 28.06.2023
రెండవ ప్రతివాది అడ్రసు :-
బెలుగూరి శ్రీనివాసులు
తండ్రి. బి. వెంకటసుబ్బయ్య,
హిందు, వయస్సు 32 సంIIలు,
శిరివెళ్ల మండలము, నంద్యాల జిల్లా.

వాది పరం న్యాయవాదులు:-
యస్.చంద్రశేఖరరెడ్డి,
జి.విష్ణుమనోహరరెడ్డి,
యం.ఓబులేసు,
కోవెలకుంట్ల,
నంద్యాల జిల్లా.
సెల్: 9440289719

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 46 / 2021

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వారి తరుపున బ్రాంచి మేనేజర్, రామాపురం
... పిటిషనర్ / వాది

// వర్సెస్ //

1. నరాల చలపతిరెడ్డి
మరియు 02 ఇతరులు ...రెస్పాండెంట్/ ప్రతివాదులు

దావా సమను కొరకు

పై నెంబరు దావాలోని రెండవ ప్రతివాదికి వ్యతిరేకముగా వాది పై కోర్టులో దావా మొత్తం రూ.1,93,035/- మరియు దావా ఖర్చులు రాబట్టుట కొరకు దావా దాఖలు చేసి యున్నారు. మీరు దావా నందు 19.04.2023వ తేదిన ఉదయం.10.30 గంటలకు పై కోర్టు యందు స్వయంగా గాని, వకీలు ద్వారాగాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా ను మీ పరోక్షంగా తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు :-
వాయిదా తేది: 19.04.2023

రెండవ ప్రతివాది అడ్రసు:-
బెలుగూరి శ్రీనివాసులు తండ్రి. బి.వెంకటసుబ్బయ్య హిందు, వయస్సు. 32 సం.లు యర్రగుంట్ల గ్రామం శిరివెళ్ల మండలము, నంద్యాల జిల్లా.

వాది పరం న్యాయవాదులు:-
యస్.చంద్రశేఖరరెడ్డి
జి.విష్ణుమనోహరరెడ్డి
యం. ఓబులేసు
కోవెలకుంట్ల, నంద్యాల జిల్లా.
సెల్: 9440289719

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 47 / 2021

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వారి తరుపున బ్రాంచి మేనేజర్, రామాపురం
... పిటిషనర్ / వాది

// వర్సెస్ //

1. మనబోలు వెంకటనారాయణస్వామి
మరియు 02 ఇతరులు ...రెస్పాండెంట్/ ప్రతివాదులు

దావా సమను కొరకు

పై నెంబరు దావాలోని రెండవ ప్రతివాదికి వ్యతిరేకముగా వాది పై కోర్టులో దావా మొత్తం రూ.4,22,193/- మరియు దావా ఖర్చులు రాబట్టుట కొరకు దావా దాఖలు చేసి యున్నారు. మీరు దావా నందు 19.04.2023వ తేదిన ఉదయం.10.30 గంటలకు పై కోర్టు యందు స్వయంగా గాని, వకీలు ద్వారాగాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా ను మీ పరోక్షంగా తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు :-
వాయిదా తేది: 19.04.2023

రెండవ ప్రతివాది అడ్రసు:-
బెలుగూరి శ్రీనివాసులు తండ్రి. బి.వెంకటసుబ్బయ్య హిందు, వయస్సు. 32 సం.లు యర్రగుంట్ల గ్రామం శిరివెళ్ల మండలము, నంద్యాల జిల్లా.

వాది పరం న్యాయవాదులు:-
యస్.చంద్రశేఖరరెడ్డి
జి.విష్ణుమనోహరరెడ్డి
యం. ఓబులేసు
కోవెలకుంట్ల, నంద్యాల జిల్లా.
సెల్: 9440289719

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 43/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

K. Siva Rami Reddy మరియు 3 ఇతరులు .... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1. K. Siva Rami Reddy, W/o. K. Siva Sankar Reddy, H.No. 9-133-2, M.V. Nagar, Allagadda (M), Kurnool (Dist)
2. M. Ashok Rami Reddy S/o. M. Rama Subba Reddy H.No. 25-685-B-27, Padmavathi Nagar, Nandyal (M) & (Dt.)
3. M. Konda Reddy, S/o. M. Pulla Reddy, H.No. 26-367-Q-5, M.S. Nagar, Nandyal (M) & (Dist).
4. V. Mahesh S/o. V. Krishna Murthy H.No. 1-224, Main Road, Allagadda (M), Nandyal (Dist) ...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 4,05,917/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బ్రిటేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 40/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

B. Swami Reddy మరియు 2 ఇతరులు .... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 3 గురికి నోటీసులు

1. B. Swami Reddy S/o. B.Pakki Reddy, H.No. 17-144-D4-4-1, Jagajjanani Nagar, Nandyal (M) Nandyal (Dist)
2. M. Lakshmi Narayana W/o. M. Hussainappa, H.No. 26-155-E-21, Bharathamatha Temple, Nandyal (M) & Dist.
3. B. Ravi Sakar, S/o. B. Venkateswarlu, H.No. 29-178-29, SBI Colony, Nandyal (M) & (Dist.) ...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 1,42,174/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 3 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బ్రిటేటర్ కర్నూలు.

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 29 / 2021

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వారి తరుపున బ్రాంచి మేనేజర్, రామాపురం
... పిటిషనర్ / వాది

// వర్సెస్ //

1. కాలువ సుబాష్ రెడ్డి
మరియు 02 ఇతరులు ...రెస్పాండెంట్/ ప్రతివాదులు

దావా సమను కొరకు

పై నెంబరు దావాలోని రెండవ ప్రతివాదికి వ్యతిరేకముగా వాది పై కోర్టులో దావా మొత్తం రూ.1,59,544/- మరియు దావా ఖర్చులు రాబట్టుట కొరకు దావా దాఖలు చేసి యున్నారు. మీరు దావా నందు 19.04.2023వ తేదిన ఉదయం.10.30 గంటలకు పై కోర్టు యందు స్వయంగా గాని, వకీలు ద్వారాగాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా ను మీ పరోక్షంగా తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు :-
వాయిదా తేది: 19.04.2023

రెండవ ప్రతివాది అడ్రసు:-
బెలుగూరి శ్రీనివాసులు తండ్రి. బి.వెంకటసుబ్బయ్య హిందు, వయస్సు. 32 సం.లు యర్రగుంట్ల గ్రామం శిరివెళ్ల మండలము, నంద్యాల జిల్లా.

వాది పరం న్యాయవాదులు:-
యస్.చంద్రశేఖరరెడ్డి
జి.విష్ణుమనోహరరెడ్డి
యం. ఓబులేసు
కోవెలకుంట్ల, నంద్యాల జిల్లా.
సెల్: 9440289719

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 45 / 2021

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వారి తరుపున బ్రాంచి మేనేజర్, రామాపురం
... పిటిషనర్ / వాది

// వర్సెస్ //

1. గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి
మరియు 02 ఇతరులు ...రెస్పాండెంట్/ ప్రతివాదులు

దావా సమను కొరకు

పై నెంబరు దావాలోని రెండవ ప్రతివాదికి వ్యతిరేకముగా వాది పై కోర్టులో దావా మొత్తం రూ.3,47,072/- మరియు దావా ఖర్చులు రాబట్టుట కొరకు దావా దాఖలు చేసి యున్నారు. మీరు దావా నందు 19.04.2023వ తేదిన ఉదయం.10.30 గంటలకు పై కోర్టు యందు స్వయంగా గాని, వకీలు ద్వారాగాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా ను మీ పరోక్షంగా తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు :-
వాయిదా తేది: 19.04.2023

రెండవ ప్రతివాది అడ్రసు:-
బెలుగూరి శ్రీనివాసులు తండ్రి. బి.వెంకటసుబ్బయ్య హిందు, వయస్సు. 32 సం.లు యర్రగుంట్ల గ్రామం శిరివెళ్ల మండలము, నంద్యాల జిల్లా.

వాది పరం న్యాయవాదులు:-
యస్.చంద్రశేఖరరెడ్డి
జి.విష్ణుమనోహరరెడ్డి
యం. ఓబులేసు
కోవెలకుంట్ల, నంద్యాల జిల్లా.
సెల్: 9440289719

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 242/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

K. Murali మరియు 4 ఇతరులు .... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1. K. Murali S/o. S. Peddanna, H.No. 2-3, Harivaram Village, Nandyal District.
2. B. Narasimhulu, S/o. B. Savarappa, Man Mazdoor, O/o. Executive Engineer, SRBC Division No. 1, Nandyal District.
3. Y. Chinnanna, S/o. Y. Ratnamaiah, Junior Assistant, O/o. Executive Engineer, SRBC Division No. 3, Nandyal District.
4. S. Surendranath Reddy S/o. S. Pedda Thirupalu Reddy, H.No. 2-44, Gangamma Peta, Gospadu Mandal, Nandyal District.
5. S. Jayaram S/o. S. Rajanna, H.No. 1-131, Chanugundla Village, Owk Mandal, Nandyal District.
...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 9,04,664/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బ్రిటేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 247/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

D. Madarsa మరియు 4 ఇతరులు .... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1. D. Madara S/o. D. Shalisa, r/o H.No. 1-40, B. Koduru Village, Bandi Atmakur (M), Nandyal (D)
2. D. Mahaboob Basha S/o. D. Kasim, r/o. H.No. 1-372, Main Road, Nandyal.
3. G. Ravi Kumar, S/o. G. Balaiah, Agriculture Extention Officer, O/o. Assistant Director of Agriculture, Nandyal District.
4. S. Manohar S/o. S. Maddileti, Agriculture Extention Officer, O/o. Agriculture Director of Agriculture, Nandyal.
5. T. Raju S/o. T. Krishtafar, Record Assistant, Social Welfare Department, Nandyal District.
...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 11,97,749/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బ్రిటేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 41/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

G.V.Raghunatha Sarma మరియు 3 ఇతరులు ...అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1. G.V. Raghunatha Sarma S/o. G. Ramanaiah, H.No. 30-726-D-6-1, Vijaya Nagar Colony, Bommalasatram, Nandyal.
2. V. Vasundhara Devi, D/o. V. Subramanyam, H.No. 30-726-D-6-1, Vijaya Nagar Colony, Bommalasatram, Nandyal.
3. G. Venkata Praveen Kumar S/o. G. Ramanaiah Senior Assistant, Municipal Office, Nandyal.
4. S. Hari Krishna S/o. S. Hema Sundarudu, H.No. 9-24, Sangapeta, Nandyal.
...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 1,65,506/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బ్రిటేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 243/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

C. Siva Sankar Goud మరియు 4 ఇతరులు .... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1. C. Siva Sankar Goud, S/o. C. Venkata Subbaiah, H.No. 4-31-B, Pasurapadu, Village, Gospadu, Nandyal, Nandyal District.
2. V. Manohar, S/o. V. Prakasham, Junior Lineman, O/o. Executive Engineer, APSPD-CL Department, Nandyal.
3. S.Venkata Narayana Raju S/o. S. Govinda Raju, H.No. 28-845-G-8, Viswa Nagar, Nandyal.
4. S. Surendranath Reddy, S/o. S.Pedda Tirupal Reddy, H.No. 2-44, Gangammapeta, Gospadu (M), Nandyal District.
5. T. Srinivasa Reddy S/o. T. Venkata Reddy, Hindi Pandit, SPGUP School, Govindapalli (V) Sirvella (M), Nandyal District.
...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 8,66,945/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బ్రిటేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 251/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

G. Vijaya Shanti మరియు 4 ఇతరులు .... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1. G. Vijaya Shanti, W/o. Kodanda Ramnaiah, r/o. H.No. 4-1710, Gadivemula Mandal, Nandyal District.
2. G. Mohan S/o. G. Kodanda Ramnaiah r/o. H.No. 4-1710, Gadivemula Mandal, Nandyal District.
3. G. Kodana Ramnaiah S/o. G. Chinna Vekata Subbanna, r/o. H.No. 4-1710, Gadivemula Mandal, Nandyal District.
4. G. Chinna Venkata Subbanna, S/o. G. Pedda Subbanna, r/o. H.No. 4-1710, Gadivemula Mandal, Nandyal District.
5. T. Srinivasa Reddy S/o. T. Venkata Reddy, Hindi Pandit SPGUP School, Govindapalli, Sirvella Mandal, Nandyal District.
...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 16,61,300/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బ్రిటేటర్ కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు

డిస్ప్యూట్ నెంబరు : 239/2022

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నంద్యాల బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

Shiak Iqbal Ahamed మరియు 4 ఇతరులు .... అపొనెంట్స్

అపొనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1. Shiak Iqbal Ahamed S/o. S. Khasimpeera, H.No. 30-43, Revenue Quarters, Nandyal (M) & (D)
2. S. Abdul Azeez, S/o. S. Abdul Sattar, SG Teacher MPUP Urdu School Ayyalur (V) Nandyal (M) & (Dist)
3. S. Nazeer Ahamed S/o. S. Rosool, SG Teacher, Siddiqui Aided Primary School, Noonepalli, Nandyal (M) Nandyal (D)
4. S. Usman Basha S/o. S. Abdul Latheef Head Constable I-Town Police Station, Kurnool. (Dist)
5. C. Sunil Babu S/o. C. Naghabushanam H.No. 29-152-12-3, Upstairs, Gelivi Colony, SBI-Colony, Nandyal (M) & District.
...అపొనెంట్స్

డిస్ప్యూట్ బకీమొత్తం రూ. 2,35,553/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ అపొనెంట్స్ అయిన మీరు 18-04-2023 వ తేదీ రోజున ఉదయం 11-00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 18-04-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బ్రిటేటర్ కర్నూలు.